# ముున్సిపల్ కార్యాలయంలో ఎసిబి సోదాలు



2 లో

-కమిషనర్, మేనేజర్ ఇళ్లల్లో సోదాలు
-జారుకున్న మిగిలిన శాఖలోన్ని అధికారులు
-మున్సిపల్ కార్యాలయంలోని ప్రతి ఫైలును క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 01 | ఏప్రిల్ | 2026
పేజీలు : 7

# ఎందుకీ ఉదాసీనత..!







## ఆధారాలున్నా మౌనమేలా..?

### వివిధ శాఖల్లో పెరుగుతున్న అవినీతి

2 లో



ప్రభుత్వ ఉద్యోగులు తమ బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించనప్పుడు తాము చట్టబద్దంగా చేయాల్సిన పనికి వ్యక్తిగత డిమాండ్లను నెరవేర్చాలని కోరినప్పుడు ప్రజల నుంచి లిఖిత పూర్వక ఆరోపణలు, మీడియాలో వార్తలు రావడం కొత్త కాదు. ఇందుకు అనుగుణంగా ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి ఆరోపణలకు ఆధారాలు ఉంటే చర్యలు తీసుకోవడం కొత్త కాదు. కానీ ఇప్పుడు ఆరోపణలు వచ్చినా ఉన్నతాధికారులు మౌనంగా ఉంటున్నారని కనీసం స్పందించడం లేదని ఇందులో కొందరు ఉన్నతాధికారులు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి మద్ధతుగా నిలుస్తున్నారన్న ఆవేదన ప్రజల నుంచి వ్యక్తమవుతుంది.

-ప్రజాపక్షం/ఖమ్మం

# కరువు కోరల్లో ఏదులాపురం చెరువు..!



సెంటర్ స్ప్రెడ్

- చేపలు పట్టేందుకు తూము ఎత్తివేత
- కాలనీలోకి పెద్ద ఎత్తున చేరిన వరద నీరు
- 35గ్రామాల మంచినీటి పథకంపై ముప్పు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు

# యుద్ధంతో సామాన్యులే సమిధలు

- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

2 లో



# ఎసిబి వరుస దాడులు





-అవినీతి అధికారుల్లో గుబులు
-మొన్న వైరా - నేడు సత్తుపల్లి

**ప్రజాపక్షం/ ఖమ్మం :** అవినీతి నిరోధక శాఖాధికారులు విస్తృతంగా దాడులు చేస్తుండడంతో అవినీతి అధికారుల్లో గుబులు మొదలైంది. సత్తుపల్లి మున్సిపాలిటీలో మంగళ వారం అవినీతి నిరోధక శాఖాధికారులు దాడి చేస్తున్నారన్న సమాచారం అందిన వెంటనే చాలా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ముఖం చాటేశారని సోషల్ మీడియా వేదికగా ప్రచారం మొదలైంది. అవినీతి నిరోధక శాఖాధికారులను ఆశ్రయించే వారి సంఖ్య పెరగడంతో పాటు వివిధ శాఖల్లో అవినీతికి పాల్పడుతున్న వారి క్రమేపి పెరుగుతుంది. గతంలో మాదిరి కాకుండా ప్రతి పనికి సంబంధించి ప్రభుత్వ కార్యాలయాల నుండి అనుమతి పొందాల్సి రావడంతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వారి సంఖ్య పెరిగింది. గతంలో భూ వ్యవహారాలు గ్రామాల్లో గ్రామ రెవెన్యూ అధికారుల వద్దనే పరిష్కారమయ్యేవి. జనన, మరణ ధృవపత్రాలు ఇతరత్రా పనులు కూడా గ్రామస్థాయిలోనే జరుగుతుండేవి. భూమి మొదలు చాలా పనులకు సంబంధించి ప్రభుత్వ కార్యాలయాలను ఆశ్రయించాల్సి వస్తుంది. వీటితో పాటే రవాణా, విద్యుత్, రెవెన్యూ,

మిగతా 2లో..

# ఎందుకీ ఉదాసీనత..!

ప్రజాపక్షం/ఖమ్మం : ప్రభుత్వ ఉద్యోగులు తమ బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించనప్పుడు తాము చట్టబద్ధంగా చేయాల్సిన పనికి వ్యక్తిగత డిమాండ్లను నెరవేర్చాలని కోరినప్పుడు ప్రజల నుంచి లిఖిత పూర్వక ఆరోపణలు, మీడియాలో వార్తలు రావడం కొత్త కాదు. ఇందుకు అనుగుణంగా ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి ఆరోపణలకు ఆధారాలు ఉంటే చర్యలు తీసుకోవడం కొత్త కాదు. కానీ ఇప్పుడు ఆరోపణలు వచ్చినా ఉన్నతాధికారులు మౌనంగా ఉంటున్నారని కనీసం స్పందించడం లేదని ఇందులో కొందరు ఉన్నతాధికారులు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి మద్దతుగా నిలుస్తున్నారన్న ఆవేదన ప్రజల నుంచి వ్యక్తమవుతుంది. పలు ఆధారాలతో కూడిన ఆరోపణలు వచ్చినప్పుడు కూడా ఉన్నతాధికారుల్లో ఉలుకు పలుకు ఉండడం లేదు. చాలా ఆరోపణలను ఎటువంటి విచారణ లేకుండానే కొట్టి పారేస్తుండగా ఇందులో కొందరు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు, ఆర్థిక వనరులుగా మారాయి. లంచం ఇప్పటిదీ కాకపోయినా కొన్ని శాఖల్లో ఇది శృతిమించిందన్న ఆవేదన సర్వత్రా వ్యక్తమవుతుంది. ఉదాహరణకు ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి రెవెన్యూ అధికారులపైన కొందరు పోలీస్ అధికారుల పైన తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. చాలా మంది లాల్లో అక్రమ ఇసుక తరలింపు రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని ఇసుక రవాణాదారులు నెలవారి చెల్లింపులు చేస్తున్నారన్న ఆరోపణలకు సంబంధించి ఎటువంటి విచారణ ఇంత వరకు సాగలేదు. ఆరోపణలు చేసిన వారిని కాని, శాఖపరమైన దర్యాప్తు కాని జరగడం లేదు. దీనితో అధికారుల్లో మనకు ఎదురేముందిలే అన్న భావన పెరిగిపోతుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతి పనికి ఒక రేటు కట్టి వసూలు చేస్తున్నారు. మధిర నియోజక వర్గంలో ఒక గిర్దావర్ ధృవపత్రాలకు కూడా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణ మండలం మొత్తం వినవస్తున్నా అది అధికారుల చెవికి తాకకపోవడం శోచనీయం. సంక్షేమ శాఖలో క్షేత్ర స్థాయి అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని సమాచారం. దీనిపై ఉన్నతాధికారులు స్పందించడం లేదు. కొన్ని శాఖల్లో ఆరోపణలు రావడం ఆర్థిక వనరుగా మారింది. ఆరోపణలు వచ్చిన వెంటనే విచారణ పేరుతో క్షేత్రస్థాయి అధికారుల నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రక్షాళన జరగాల్సి ఉంది. ప్రతి మండలం లోనూ ఏదో ఒక శాఖలో అవినీతి అధికారులు హల్‌చల్ చేస్తున్నారు. మట్టి, ఇసుక మాఫియా విషయంలో సర్వం తామై వ్యవహరిస్తున్నారు. ఇక ఎక్సైజ్ శాఖ తీరు ఎంత చెప్పిన తక్కువే. బెల్ట్ షాపులు ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నా సిండికేట్లు మద్యం ప్రియులను దోపిడీ చేస్తున్నా స్పందించడం లేదు. పైగా బెల్ట్‌షాపులపై మీడియాలో వార్తలు వస్తే ఆయా ప్రాంతాలకు వెళ్లి హల్‌చల్ చేసి బెల్ట్‌షాపుల వద్ద నుంచి వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఉన్నతాధికారులు ఆరోపణలు వచ్చిన వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటే ఈ పరిస్థితి ఎదురు కాదు. అవినీతి నిరోధక శాఖాధికారులు ఇటీవల కాలంలో గణనీయంగా దాడులు చేస్తూ అవినీతి అధికారులను పట్టుకుని కేసులు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారు. 95 శాతం అవినీతి నిరోధక శాఖకు దొరికి వారిలో బాధితుల ఫిర్యాదు మేరకు దాడి చేస్తే తప్ప అవినీతి అధికారులు ఇతరత్రా దొరికిన ఘటనలు లేవు. అధిక లంచం అడిగినప్పుడు లంచం తీసుకుని కూడా మరి కొంత డబ్బు కావాలని కక్కుర్తి పడినప్పుడో బాధితులు అవినీతి నిరోధక శాఖాధికారులను ఆశ్రయిస్తున్నారు. ఆన్‌లైన్ నగదు బదిలీ వచ్చిన తర్వాత తమ స్నేహితులు, కార్యాలయాల్లో పనిచేసే ఇతర సిబ్బంది ఖాతాకు నగదును బదిలీ చేస్తున్నారు. ఎక్కడ ఎవరికి దొరకని రీతిలో లంచం పిండుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఆరోపణలు వచ్చిన వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవడం ప్రారంభిస్తే ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్యులకు ఊరట లభిస్తుంది. లేదంటే ప్రతి పనికి ఎంతో కొంత చెల్లించుకోక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పుడు కంప్యూటరీకరణ జరిగిన తర్వాత అధికారులు పని చేయకుండా తప్పించుకునేందుకు సర్వర్లు పని చేయలేదంటూ ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటున్నారు.ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఫిర్యాదులపై స్పందిస్తే ప్రభుత్వ కార్యాలయాల నుండి ప్రజలకు వీలైనంత త్వరగా పనులు జరగడమే కాకుండా అవినీతికి ఆస్కారం లేకుండాపోతుంది. ఉలుకు పలుకు లేకపోతే క్షేత్ర స్థాయి అధికారుల్లో బరితెగింపు పెరుగుతుంది.

# యుద్ధంతో సామాన్యులే సమిధలు

ప్రజాపక్షం/కొత్తగూడెం : అమెరికా సామ్రాజ్యవాద యుద్ధ పోకడలు ప్రపంచ శాంతికి పెనుప్రమాదంగా మారిందని, ఈ యుద్ధం భారీ ప్రాణ నష్టానికి, ప్రాంతీయ అస్థిరత్వానికి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విచ్చిన్నానికి దారి తీసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు ఎస్ఆర్ గార్డెన్స్‌లో మంగళవారం జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అమెరికా,ఇజ్రాయేల్ దేశాలు ఇరాన్‌పై ఏక పక్ష యుద్ధం చేస్తున్నాయని, దీని వల్ల అమాయకులు సమిదలవుతున్నారని, సుమారు 3300 మందిని పొట్టన పెట్టుకున్నారని, పసి పిల్లలను కూడా వదల్లేదని మండిపడ్డారు. ఈ నరమేధానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశ నౌకాదళంపై దాడి జరిగినప్పటికీ, దేశంలో యుద్ధం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నప్పటికీ దేశ ప్రధాని నరేంద్రమోడి కనీసం నోరుమెదపక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. విదేశాంగ విధానానికి కట్టుబడ్డ మోడి మానవీయ కోణాన్ని మరిచారని చెప్పారు. అమెరికా ప్రక్కనే ఉన్న క్యూబాపై కూడా కత్తికట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధ కారణంగా దేశంలో పరిస్థితులు క్రమంగా మారిపోతున్నాయని, ధరలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ ధరలతో పాటు ఇతర నిత్య వసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో 3 వేల మంది మావోయిస్టులను ప్రభుత్వం హతమార్చిందని, కేంద్ర పోకడల కారణంగా అనేక మంది లొంగిపోతున్నారని చెప్పారు. చర్చలకు రానివ్వకుండా మారణహోమం సృష్టిస్తూ భయానక వాతావరణాన్ని కల్పించారని చెప్పారు. మావోయిస్టు రహిత భారతాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పిన కేంద్రం ఆ దిశగా సత్ఫలితాలు సాధించామంటూ చెప్పుకుంటుందని అన్నారు. సింగరేణి సంస్థను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, కార్మికుల హక్కులను కాలరాస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సేవ్ సింగరేణి పేరుతో సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయం ముట్టడి కార్యక్రమం విజయ వంతమైందని, దీంతో ప్రభుత్వానికి తమ సత్తా ఎంటోచాటామని తెలిపారు. సింగరేణి కార్మికుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకుల విధానాన్ని అవలంభిస్తోందని తెలిపారు. రాజకీయ సయోధ్యకు తాము కట్టుబడే ఉన్నామని,కానీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేసేందుకు వెనుకంజ వేసేదే లేదని స్పష్టం చేశారు. కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థులు, జర్నలిస్టుల సమస్యలపై శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తన గళాన్ని అసెంబ్లీలో వినిపిస్తున్నారని, చట్ట సభల్లో మన ప్రాతినిధ్యం పెంచుకునేందుకు కృషి చేయాలన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగి తమ సత్తా ఎంటో చాటామని, కమ్యూనిస్టులను తక్కువ చేసి చూసిన, మాట్లాడిన వాళ్ల నోళ్లు ఎల్లబెట్టుకునే ఫలితాలు సమిష్టిగా రాబట్ట గలిగామన్నారు. రానున్న జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగిద్దామని తెలిపారు. జి వీరస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర రావుతో పాటు కే సారయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, మిర్యాల రంగయ్య, మున్నా లక్ష్మీ కుమారి, ఎస్‌డి సలీం, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళీ, మువ్వా వెంకటేశ్వరరావు, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, రేసు ఎల్లయ్య, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, అడుసుమిల్లి సాయిబాబా, ఎస్‌కే ఫహీమ్ దాదా, డి శంకర్, బంధం నాగయ్య, మండల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పెండింగ్ రెమ్యూనరేషన్ చెల్లించాలి

ప్రజాపక్షం/బోనకల్ : ఉపాధ్యాయులు, ఉద్యోగుల పెండింగ్ రెమ్యూనరేషన్‌ను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్‌సి స్పాట్ వాల్యుయేషన్, కులగణన రెమ్యూనరేషన్ చెల్లింపులు చేయకుంటే ఏప్రిల్ 1వ తేదీన ప్రారంభం అవుతున్న ఎస్ఎస్‌సి స్పాట్ కేంద్రాల్లో టిటిజిపిసి, యుఎస్‌పిసి, జాక్టో జేఏసి ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఈరోజు వరకు పారితోషికం ఇవ్వకపోవడంపై పోరాట కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

ఈ విషయాలపై ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియాకు మంగళవారం రాష్ట్ర నాయకులు వినపత్రం ఇచ్చారని, దీనిపై వారు స్పందిస్తూ సమస్యల పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న వారికి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు షేక్. రంజాన్, కోశాధికారి వల్లంకొండ రాంబాబు, కార్యదర్శులు షేక్.ఉద్దండు, షరీఫ్, గుగులోతు రామకృష్ణ, పి.సురేష్, జి.రాజశేఖర్, ఎన్.వీరబాబు, జానిమియా తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఏసిబి సోదాలు

ప్రజాపక్షం/సత్తుపల్లి: సత్తుపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం సోదాలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలోని లోపల వ్యక్తులను బయటకు రానివ్వకుండా గేట్లు వద్ద కానిస్టేబుళ్లను గస్తీ పెట్టారు. అదేవిధంగా బయట నుండి కూడా లోపలకి ఎవ్వరిని అనుమతించ లేదు. కార్యాలయం లోపల ఏం జరుగుతుంది, ఏం తనిఖీ చేస్తున్నారు తదితర విషయాలను బయటకు రానివ్వకుండా పకడ్బందీగా పనులు చేస్తున్నారు ఏసిబీ అధికారులు. మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తుండటంతో పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు కనిపించటం లేదని ప్రజలు గుస,గుసలాడుకుంటున్నారు. అదే విధంగా పట్టణంలోని డాక్యుమెంట్ రైటర్ లు, మోటార్ వెహికిల్ కార్యాలయంలో చక్రం తిప్పే ఏజంట్లు మరి కొంత మంది తమ దుకాణాలు సర్దుకున్నారు. ఇక మున్సిపల్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఒక్కసారిగా జరిపిన మెరుపు దాడులు కలకలం రేపాయి. గత రెండేళ్లుగా సాగుతున్న అక్రమాలపై పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేయడంతో సుమారు 15 మంది అధికారుల బృందం ఈ తనిఖీలు చేపట్టింది. ఆర్థిక సంవత్సరం ముగింపు రోజున ఈ దాడులు జరగడం విశేషం. మున్సిపాలిటీలోని టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, ఇంజనీరింగ్, అకౌంట్స్, పారిశుద్ధ్యం, బిల్ కలెక్టర్ విభాగాలను ఏసీబీ తన ఆధీనంలోకి తీసుకుంది. సిబ్బంది సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని, ఎవరినీ బయటకు వెళ్లనివ్వకుండా విడివిడిగా విచారిస్తున్నారు. అదే సమయంలో మున్సిపల్ కమిషనర్ కె. నరసింహ నివాసంలో సోదాలు నిర్వహించారు. అదే విధంగా మేనేజర్ శ్రీనివాసరావు నివాసానికి వెళ్ళగా అక్కడ ఎవ్వరూ లేకపోవటంతో ఏసీబీ బృందం వెనుదిరిగింది. సోదాలు పూర్తవ్వటానికి సమయం పడుతుందని ఏసిబీ డీఎస్పీ రమేష్ తెలిపారు. సోదాలు పూర్తయిన అనంతరం పూర్తి వివరాలు తెలుపుతామన్నారు.

# ఏసిబి వరుస దాడులు

(మొదటిపేజీ తరువాయి)

ఎక్సైజ్, సంక్షేమ శాఖ, పోలీస్, వ్యవసాయ, వైద్య, విద్య, పంచాయతీరాజ్ శాఖల్లో పనులకు సంబంధించి లంచం డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇప్పుడు కూడా సాధారణ స్థాయిలో ఎంతో కొంత ముట్టజెప్పి పనులు చేయించుకోవాలన్న ఆలోచన ఉన్న వారి సంఖ్య అధికంగా ఉంది. కాని లంచాలు తీసుకుని కూడా పనిచేయకపోవడం ఒకసారి తీసుకున్న తర్వాత మరల లంచం డిమాండ్ చేయడం పొంతన లేని సమాధానాలు ఇస్తూ ఇబ్బందులు పెడుతున్నప్పుడు మాత్రమే బాధితులు అవినీతి నిరోధక శాఖాధికారులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల్లో నీతి, నిజాయితీలతో పనిచేస్తూ అత్యుత్తమ సేవలు అందించడానికి ప్రయత్నించే వారి సంఖ్య ఇప్పటికీ గణనీయంగానే ఉంది. అటువంటి వారు ప్రతి కార్యాలయంలో ఒకరో ఇద్దరో ఉండబట్టి సామాన్య ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారన్న చర్చ మరో పక్క సాగుతుంది. ఇప్పుడు లంచం డిమాండ్ చేయడం హక్కుగా మారిందన్న భావన ఉద్యోగుల్లో ఏర్పడడం తీసుకున్న తర్వాత కూడా ఇబ్బందులు పెట్టడమే అవినీతి నిరోధక శాఖాధికారులను ఆశ్రయించేందుకు కారణమవుతుంది. కొద్ది రోజుల క్రితం వైరా రవాణా శాఖాధికారి ఘటనలో ఇదే జరిగింది. ఇటుక, మట్టి తరలిస్తున్న కొందరు క్రమం తప్పకుండా చెల్లింపులు జరుపుతున్నప్పటికీ వారిని ఇబ్బందిపెడుతున్న నేపథ్యంలోనే వారు అవినీతి నిరోధక శాఖాధికారులను ఆశ్రయించడం అధికారులు దాడులు చేసి రవాణాధికారి పై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరిగింది. అవినీతి నిరోధక శాఖాధికారులు దాడులను మరింత విస్తృత పర్చాల్సి ఉంది. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల నుండి ఇబ్బందులు లేని పరిస్థితుల్లో నియమ నిబంధనలకు లోబడి పనులు చేయాల్సిన బాధ్యత తమపై ఉందని అధికారులు గుర్తెరిగితే దాడులు, ఆరోపణలు ఉండవు.

# బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలకం



ప్రజాపక్షం/చింతకాని : సర్వైకల్ క్యాన్సర్‌ను ముందుగానే నివారించేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో ప్రభావవంతంగా పని చేస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామారావు తెలిపారు. మంగళవారం చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 26 మంది 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు ఈ టీకా వేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌కు దూరంగా ఉండవచ్చని ఆయన తెలిపారు. అవగాహనతో తల్లిదండ్రులు ముందుకు వచ్చి తమ పిల్లలకు టీకా వేయించాలన్నారు. ప్రస్తుతం అందిస్తున్న ఈ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ బాబ్జీప్రసాద్, ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, ఎస్సై వీరేందర్, మండల వైద్యాధికారి డాక్టర్ ఆల్తాఫ్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఎంఎస్ జిల్లా కన్వీనర్‌గా యార్లగడ్డ రాఘవ



ప్రజాపక్షం/ బోనకల్ : భారతీయ మజ్దూర్ సంఘం(బిఎంఎస్) రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశం సోమవారం హైదరాబాద్‌లోని భారతీయ మజ్దూర్ సంఘ్(బిఎంఎస్) రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈసమావేశంలో బిఎంఎల్ ఇండియా అధ్యక్షులు సుంకరి మల్లేశం పాల్గొని ఖమ్మం జిల్లా కన్వీనర్‌గా బోనకల్ మండల కేంద్రానికి చెందిన యార్లగడ్డ రాఘవని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రాఘవ మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద జాతీయ వాద కార్మిక సంఘం బిఎంఎస్ అని, ఖమ్మం జిల్లా కన్వీనర్‌గా నన్ను ఎన్నుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. జిల్లాలోని కార్మికులందరిని ఐక్యం చేసి వారి సమస్యలపై పోరాటం చేస్తూ ఖమ్మం జిల్లాలో బిఎంఎస్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన క్షేత్ర సంఘటన మంత్రి రాధాకృష్ణ, స్టేట్ ప్రెసిడెంట్ రామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్మోహన్‌రావుకి ధన్యవాదాలు తెలిపారు. రాఘవ నియామకం పట్ల ఖమ్మం జిల్లా బిఎంఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# ఉద్యోగ విరమణతో ఆనందం, ఆందోళన

**-ఎస్‌జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** అంకిత భావంతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో ఆనందంతో పాటు పెన్షన్ బకాయిలు ఎప్పుడు వస్తాయోనని ఆందోళన చెందుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్‌జిపిఏటి) జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య తెలిపారు. మంగళవారం సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎం. ఏసుపాదం, చింతకాని ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు కొత్తూరు సీతారామారావు, వెలుగుమట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏజి ప్రమీల ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయా పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఎస్‌జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, కార్యదర్శులు బెల్లం రాధాకృష్ణ, కనపర్తి నాగప్రసాద్, సీనియర్ కార్యకర్త చిదిరాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని డైరీని బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరిశ పుల్లయ్య మాట్లాడుతూ పదవి విరమణ పొందిన వారికి ఎస్‌జిపిఏటి తరుపున వారికి కావాల్సిన సేవలను అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్‌రావు, బివి శర్మ, ఎం. ఉదయలక్ష్మి, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు కోల్పోయిన పేదలందరికీ స్థలాలు కేటాయించాలి

**-సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** వెలుగుమట్ల ప్రాంతంలో ఇండ్లు కోల్పోయిన పేదలందరికి ఇండ్ల స్థలాలు, ఇండ్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన్ భూముల నుండి పేదల నివాసాలను తొలగించి వారికి సరైన పునరావాసం కల్పించకపోవడం దారుణమన్నారు. నెలల తరబడి నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. వెలుగుమట్ల ప్రాంతంలో ఇండ్లు కోల్పోయిన పేదలందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు కేటాయించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. లబ్దిదారుల జాబితాపై మరోమారు విచారణ జరిపి అర్హులైన వారికి స్థలాలు కేటాయించాలని అదనపు కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రం, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, షేక్ మీరాసాహెబ్, ఎస్.నవీన్‌రెడ్డి, షేక్ నాగుల్‌మీరా, బోడపట్ల సుదర్శన్, బేగం, బాగం అజిత, ఎవి రెడ్డి, కూచిపూడి నరేష్, నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం మహిళలకు వరం

**-మేయర్ పునుకొల్లు నీరజ**
**-రద్దీకి అనుగుణంగా బస్ సర్వీసులు**
**-ఆర్ఎం సరిరామ్**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం మహిళలకు వరమని ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ. 10వేల కోట్ల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా మంగళవారం ఖమ్మం నూతన బస్టాండ్‌లో ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ అధ్యక్షతన అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. ప్రధానంగా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారు, చిరుద్యోగ మహిళలకు ఇది ఎంతగానో ప్రయోజనకరంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ. 10వేల కోట్ల ఛార్జీలను మహిళలు ఆదా చేసుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ మాట్లాడుతూ 290 కోట్ల ప్రయాణాలు, రూ. 10వేల కోట్ల ఛార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా వేడుకలను నిర్వహించారు. మహిళా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్ సర్వీసులను పెంచామని మహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్న మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం రీజినల్ పరిధిలో 101634091 మంది మహిళలు ఇప్పటి వరకు ప్రయాణించారని రూ. 492.19 కోట్లు మహిళలు ఛార్జీలను ఆదా చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మహలక్ష్మి పథకాన్న సంపూర్ణంగా సద్వినియోగం చేసుకున్న ఐదుగురు మహిళా ప్రయాణికులను శాలువలతో సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిపో మేనేజర్ ఎం. శివప్రసాద్, అకౌంట్ ఆఫీసర్ జ్యోత్స్న, డిపో సిబ్బంది, మహిళా ప్రయాణికులు పాల్గొన్నారు.

## కృష్ణకు పరామర్శ

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని 29వ వార్డుకు చెందిన ఏఐటీయూసీ సభ్యుడు, మున్సిపల్ ఎలక్ట్రిషన్ వర్కర్ కామల్ల కృష్ణను ఏఐటీయూసీ నాయకులు మంగళవారం పరామర్శించారు. ఇటీవల స్తంభంపై ఎలక్ట్రిషన్ పనిచేస్తుండగా అక్కడి నుంచి జారి కిందపడి చేయి విరిగిన నేపథ్యంలో ఇంటివద్ద కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యుడు, ఖమ్మం నగర కార్పొరేటర్ బి.జి క్లెమెంట్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు గాదె లక్ష్మి నారాయణ, 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావు, ఏఐకేఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్‌రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్,



తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టార్ అండ్ అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నకిరేకంటి కృష్ణ, ఖమ్మం నగర కార్యదర్శి నాగేంద్రబాబు, మున్సిపాలిటీ అధ్యక్షుడు అనుముల నరేందర్‌రెడ్డి, యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్‌తేజ్ పాల్గొన్నారు.

## పోలీసు అధికారుల సేవలు మరువలేనివి : సిపి



**ప్రజాపక్షం/ఖమ్మంక్రైం :** వివిధ పోలీస్‌స్టేషన్లలో సుదీర్ఘకాలం బాధ్యతలు చేపటి ప్రజలకు, పోలీసుశాఖకు పోలీస్ అధికారుల సేవలు మరువలేనివని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ అన్నారు. మంగళవారం స్థానిక కమిషనర్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులను ఆయన సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధ్యతయుతమైన విధులు నిర్వహించి ఎనలేని సేవలందించారని కొనియాడారు. విధినిర్వాహణలో తోడ్పాటు నందించిన కుటుంబ సభ్యులను అభినందించారు. శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో ఎస్సైలు కె.కొడెత్రాచు, ఎస్‌కె మదార్, జి.భీమా, బి.పుల్లారావు, ఏఆర్ ఎస్ఐ బి.హరిబాబు, ఏఎస్సై వి వి చార్యులు, హెడ్‌కానిస్టేబుల్ వి.బాబురెడ్డి, హోంగార్డ్ వై జాన్ ఉన్నారు.

## మహాలక్ష్మీ పథకం మహిళలకు వరం



**ప్రజాపక్షం/ మధిర :** మహిళలపై ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుని మహాలక్ష్మి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో మంగళవారం మధిర డిపోలో మేనేజర్ రామయ్య అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని కొనియాడారు. ఈ పథకం ద్వారా మహిళలకు ప్రయాణ సౌకర్యం మెరుగపడటమే కాకుండా సామాజికంగా, ఆర్థికంగా వారికి బలాన్ని అందిస్తోందని తెలిపారు. డిపో మేనేజర్ ఆర్.రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం ద్వారా 290 కోట్లకుపైగా ఉచిత ప్రయాణాలు జరిగి మహిళలు సుమారు 10వేల కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ, మండల అధ్యక్షులు మిరియాల రమణగుప్త, సూరంశెట్టి కిషోర్, మార్కెట్ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమనూరి వంశీకృష్ణ, టివిరెడ్డి, మహిళా సంఘ సభ్యులు, ఆర్పిలు, టౌన్ మిషన్ కోఆర్డినేటర్లు, డిపో సిబ్బంది, మహిళా ప్రయాణీకులు పాల్గొన్నారు.

## చావలి రామరాజుకు ఘనసన్మానం



**ప్రజాపక్షం/ మధిర :** మధిర బార్ కౌన్సిల్ అధ్యక్షునిగా ఎన్నికైన చావలి రామరాజును టివిఎం స్కూల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి వెంకాయమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చావలి రామరాజు ఎన్నిక కావడం సంతోషదాయకమన్నారు. పేద ప్రజలకు న్యాయం అందించడానికి రామరాజు చూపిస్తున్న చొరవ అభినందనీయమన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు చావలి రామరాజు వాకర్స్ సభ్యులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టివిఎం వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## పౌరహక్కుల పట్ల అవగాహన అవసరం



**ప్రజాపక్షం/చింతకాని :** పౌరహక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల సాంఘిక సంక్షేమాధికారి కొత్తా వెంకటేశ్వరరావు అన్నారు. పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని నాగులవంచ రైల్వేకాలనీలో సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరహక్కులు , విధులు, భాధ్యతలు పట్ల వారికి అవగాహన కల్గించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మట్లాడుతూ అందరూ సమానమేనని, ఇంకా ఏమైనా సాంఘిక దురాచారాలు కులవివక్షత తక్కువ ఎక్కువ అనే భేదాబిప్రాయాలు ఎవరైనా చూపితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేంద్ర , ఉపసర్పంచ్ రమేష్, గిర్దావర్ ఏకవీర , జీపీవో , పంచాయతీ కార్యదర్శి, ఐకేపీ సీసీ భాస్కర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్.టి జోసెఫ్‌లో గ్రాడ్యుయేషన్‌డే



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీలోని 7వ వార్డులో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రశాంతి సిస్టర్ మాట్లాడుతూ...విద్యార్థులు విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు అధిరోహించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ వారికి సర్టిఫికేట్లు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిస్టర్ ఫ్యాన్సీ, రేష్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రెండు శాఖల మధ్య వివాదం

**-అసంపూర్తిగా రోడ్డు నిర్మాణం**

**ప్రజాపక్షం/కూసుమంచి :** రెండు శాఖల మధ్య వివాదంతో రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయింది. పంచాయతీరాజ్, నీటి పా రుదల శాఖాధికారుల మధ్య రోడ్డు నిర్మాణంలో ఏర్పడిన వివాదం ప్రయాణికులకు ఇబ్బందులు తెచ్చిపెడుతుంది. కూసుమంచి మండల పరిధిలోని పాలేరు చేపల మార్కెట్ నుండి హట్యా తండా వరకు రూ. 1.22 కోట్లతో రోడ్డు నిర్మించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖాధికారులు ఈ రోడ్డు నిర్మాణంలో కాలువ మట్టిని తవ్వారన్న విషయంలో ఇటు నీటిపారుదల శాఖాధికారులకు, పంచాయతీరాజ్ శాఖాధికారుల మధ్య వివాదం ఏర్పడింది. బిటి రోడ్డు నిర్మాణం పూర్తయినప్పటికి ఇరువైపులా మట్టి పోయకపోవడంతో ద్విచక్ర వాహనదారులు తరచూ కిందపడుతున్నారు. ఎందుకు పూర్తి చేయడం లేదన్న విషయంపై ఆరా తీయగా ఎన్నెస్పి కాలువ మట్టిని రోడ్డు పక్కన పోసేందుకు అక్కడక్కడ కాలువకు ఇబ్బందికరంగా మారడంతో నీటిపారుదల శాఖాధికారులు అడ్డుకున్నారు. కాలువను పెకిలించిన చోట తిరిగి మరమ్మతులు చేయాలని నీటిపారుదల శాఖాధికారులు పట్టుబడుతున్నారు. ఈ రహదారిపై ప్రయాణికులు ఎక్కువగా ద్విచక్ర వాహనాల ద్వారా ప్రయాణిస్తుంటారు. యాద మరిస్తే కాలువలో పడే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతుంది. రోడ్డు నిర్మాణాన్ని తక్షణం పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ డిఈ వంశీని వివరణ కోరగా రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిన మాట వాస్తవమేనన్నారు. ఎన్నెస్పి కాలువను తవ్వింది మేము కాదని ఆ కాలువ తవ్వకాలతో మాకు ఎటువంటి సంబంధం లేదన్నారు. తొందరలోనే కాలువకు గోడ కట్టడమో లేక మట్టి పోయడమో నిర్ణయించి వీలైనంత తొందరగా పనులు చేపడతామని తెలిపారు.





# ప్రజాపాలన సభల్లో రైతు సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/వైరా:** రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 2 నుంచి నిర్వహించే ప్రజా పాలన సభలు రైతు సమస్యలు పరిష్కార వేదికగా నిర్వహించాలని, ప్రజాపాలన సభల్లో మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవార ంవైరా బో డేపూడి వెంకటేశ్వరరావు భవన్ంఓల రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు అధ్యోతన జరిగిన తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ, మండల కమిటీ సంయుక్త సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రైతులు మొక్కజొనేన వరి, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం మరోవైపు వాతావరణం మార్పులు అకాల వర్షాలు హెచ్చరికలు, మధ్య తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులు విక్రయంకు సిద్ధంగా ఉంచిన మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కోసం కేంద్రాయలు వెంటనే ప్రారంభించాలని , లేక పోతే అ కాల వర్షాలు హెచ్చరికలు నేపద్యంలో అతి తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు రైతులు విక్రయం చేసే పరిస్థితి నెలకొంది అన్నారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధులు కేటాయింపులు తక్కువ చేయడం వలన రైతులపై ఎరువులు భారం పెరిగే అవకాశం ఉందన్నారు. సోమవరం రెవిన్యూలో నిషేధిత జాబితాలో ఉంచిన సాగు భూములను ఆ జాబితాలో నుంచి తొలగించాలిన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తూము సుధాకర్, హరి వెంకటేశ్వరరావు, కామినేని రవి, వెంపటి రాజా, శీలం వెంకటరెడ్డి, గాలి అరుణ, చింతనిప్పు చంద్రరావు, నల్లమల కోటేశ్వరరావు, షేక్ మజీద్‌బీ, షేక్ రహినా, యనమద్ది రామకృష్ణ, నర్వనేని సత్యం, దొంతిబోయినఅచ్చారావు, వడ్లమూడి మధు, గుమ్మా మురళి, చిత్తారు మురళి తదితరులు పాల్గొన్నారు.




# నేటి నుంచి ఇంటింటికి సిపిఐ

**-గోవిందాపురం(ఎల్)లో ప్రారంభించనున్న తోట**

**ప్రజాపక్షం/బోనకల్:** భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా సమితి ఇంటింటి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్టు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు యంగల ఆనందరావు కోరారు. మండలంలోని ముష్టికుంట్లలో విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి నుంచి పది రోజుల పాటు మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డుల సమస్యలను గుర్తించడం జరుగుతుందని అన్నారు. సమస్యల పరిష్కార దిశగా కార్యాచరణ రూపొందిచండం, పార్టీ సంస్థాగత నిర్మాణం, సభలు, సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, మహిళలకు రూ.2500, ఆటో కార్మికులకు చేయూతనివ్వాలని, జర్నలిస్టులకు, ఉద్యమకారులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఎల్1, ఎల్2, ఎల్3 లిస్టులో ఉన్న అర్హులకు బేస్‌మెంట్ కట్టారని, కొంత పనులు జరిగాయని ఎంపిక చేయకపోవడంతో నిరుపేదలు ఆవేదన గురువుతున్నారని, రెండవ లిస్టులో అటువంటి అవకాశం కల్పించాలన్నారు. గత ప్రభుత్వంలో ఆర్వోబి బ్రిడ్జి కింద ఉన్న చిరు వ్యాపారుల బడ్డీలను తొలగించడంతో అనేక మంది ఎటువంటి ఆదాయం లేక కుటుంబాన్ని భారంగా వెల్లదిస్తున్నారన్నారు. అర్ అండ్‌బి పక్కన ఉన్న ప్రభుత్వ కార్యాలయాల వద్ద కాంప్లెక్స్‌లను నిర్మించి చిరువ్యాపారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా ఏప్రిల్ ఒకటిన గోవిందాపురం(ఎల్) గ్రామంలో ప్రారంభించి 10 వరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఆనంద రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్ 1 గోవిందాపురం (ఎల్)తో పాటు లక్ష్మీపురం గ్రామంలో కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని సిపిఐ ఇంటింటి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.



# 20వ వార్డులో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**పర్యవేక్షించిన కౌన్సిలర్ వుంద్రు వరలక్ష్మి**

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్న విషయాన్ని వార్డు కౌన్సిలర్ వుంద్రు వరలక్ష్మి శ్యామ్‌బాబు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో అధికారులు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే ప్రాంతంలో విద్యుత్ సమస్య లేకుండా ఎత్తుగా హైలెవెల్‌లో తీగలు ఉండే విధంగా ఎత్తైన పోల్స్‌ను నాలుగు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. మంగళవారం విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయడాన్ని వార్డు కౌన్సిలర్ వుంద్రు వరలక్ష్మి శ్యామ్‌బాబు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్ ఐ కేర్ హాస్పిటల్ నిర్వాహకులు వుంద్రు శ్యామ్‌బాబు, లైన్ ఇన్‌స్పెక్టర్ బెనర్జీ, బీక్యా తదితరులు పాల్గొన్నారు.





# మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం లకారం ట్యాంక్ బండ్‌పై డిస్ట్రిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. డిస్ట్రిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్, ఖమ్మం కార్పోరేషన్ సహకారంతో లకారం ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేసిన శుద్ధి చేసిన మంచినీటి కేంద్రం (మినరల్ వాటర్ ప్లాంట్)ను మేయర్ పునుకొల్లు నీరజ, తానా మాజీ అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ లకారం ట్యాంక్‌బండ్‌కు వచ్చే సందర్శకులకు, వాకర్స్‌కు ఉపయోగపడేవిధంగా మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.




# 95 శాతం పన్నులు వసూళ్లు

**కార్యదర్శులను అభినందించిన ఎంపిడివో, ఎంపివో**

**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలంలో 22 గ్రామపంచాయతీలో పన్నులు వసూలు చేయడంలో గ్రామ కార్యదర్శి సక్సెస్ అయ్యారని చెప్పవచ్చును. మండలంలో 18 గ్రామపంచాయతీల్లో 95% ప్నులు వసూలు చేయగా నాలుగు పంచాయతీల్లో 100% పన్నులు వసూలు చేశారు. రెబ్బవరం 86% తాటిపూడి 87% విప్పలమడక 86% గన్నవరం 87% పాలడుగు 87% సిరిపురం 87% గొల్లపూడి 90%, అష్ణగుర్తి 91% పుణ్యపురం 91% స్టేజిపినపాక 91% కొండకొడిమ 92% వల్లాపురం 92% దాచాపురం 93% గొల్లెనపాడు 93% ఖానాపురం 93% గరికపాడు 94% ముసలిమడుగు 95% లింగన్నపాలెం, గోవిందాపురం,స్నానాల లక్ష్మీపురం, కొష్టాల గ్రామపంచాయతీలు 100% పన్నులు వసూలు చేశారు. 22 గ్రామపంచాయతీల్లో రూ.40,12,453లకు పన్నులకు గాను రూ.3633833లు వసూలు చేశారు.



# పంట మార్పిడిపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/వైరా:** వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో పంట మార్పిడిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.చైతన్య మాట్లాడుతూ పంట మార్పిడి యొక్క ఆవశ్యకతను, సమగ్ర వ్యవసాయం పైన అవగాహన కల్పించారు. డాక్టర్ టి.పావని, కీటక శాస్త్రవేత్త మాట్లాడుతూ పంట మార్పిడిలోని వివిధ అంశాలను, రైతుల యొక్క అభిప్రాయాలను సేకరించడం అంతేకాకుండా ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్, కొణిజర్ల బాలాజి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎరువుల లభ్యత పంటల్లో వాటి యొక్క వినియోగం పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వివిధ గ్రామాల్లో జరిగింది. వివిధ పంట మార్పిడిపై అవగాహన కల్పించారు.



# పాఠశాలలో గణిత టాలెంట్ టెస్టు

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో నాల్గొవ, ఐదవ తరగతి విద్యార్థులకు గణిత విషయంపై ప్రత్యేక టాలెంట్ టెస్టును మంగళవారం నిర్వహించారు. విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి పెంపొందించడం, ఖచ్చితత్వం, వేగం, తార్కి ఆలోచన శక్తులను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ పరీక్షను నిర్వహించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని తమ గణిత నైపుణ్యాలను ప్రతిభావంతంగా ప్రదర్శించారు. ఈసీఆర్ ప్రోగ్రాంలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలో నాణ్యమైన బోధనతో పాటు అభ్యాస ఫలితాలు మెరుగుపరచే దిశగా ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తున్నారని హెచ్‌ఎం వెల్లంకి నాగరాజు పేర్కొన్నారు. విద్యార్థుల సామర్థ్యాలను వెలికి తీయడమే లక్ష్యంగా ఇటువంటి విద్యా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.రామారావు, విద్యావాలంటీర్ వి.కృష్ణవేణి పాల్గొన్నారు.



# రైతుల అవగాహన

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని మీనవోలు, తక్కెళ్లపాడు గ్రామాల్లో వ్యవసాయ పరిశోధన స్థానం మధిర వారి ఆధ్వర్యంలో పంటల వైవిధ్ధికరణపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. శాస్త్రవేత్త డాక్టర్ రుక్మిణిదేవి వివిధ పంటల్లో వైవిధ్ధికరణపై వివరించడం జరిగింది. వరి తర్వాత వరికి బదులుగా ఆరుతడి పంటలైన ప్రొద్దుతిరుగుడు, అపరాలు, నువ్వులు పండించడం వలన భూసారాన్ని కాపాడటమే కాకుండా పంట మార్పిడి చేసుకోవచ్చని, తద్వారా అధిక దిగుబడి సాధించవచ్చు అని తెలిపారు. అలానే కూరగాయలు, పశుగ్రాస పంటలను కూడా వేసుకోవాలని, పప్పు ధాన్యల విస్తీర్ణం తగ్గుటకు గల కారణాలను అడిగి తెలుసుకోవటం జరిగింది. కీటక శాస్త్రవేత్త కె.నాగస్వాతి మాట్లాడుతూ పంట వైవిధ్ధికరణ చేసుకోవడం వలన చీడపీడల ఉధృతి తగ్గుతుందని, రైతులు అపరాలు వేసుకోవడానికి మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంఓలో మీనవోలు, తక్కెళ్లపాడు సర్పంచ్‌లు, ఎఇఓ సింధూర్, పంచాయతీ కార్యదర్శి హరి, రైతులు పాల్గొన్నారు.



# మేయర్ మూడ్ గణేష్‌కు ఘనసన్మానం

**శక్తి వంచన లేకుండా అభివృద్ధికి కృషి చేయాలి : ఎస్‌కే సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్‌గా ఎన్నికైన మూడ్ గణేష్‌ను కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. లక్ష్మీ దేవిపల్లి మండలం లోతువాగు ఎస్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో మేయర్‌ను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా షాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ కొత్తగూడెం కార్పొరేషన్ సమగ్రాభివృద్ధికి నూతన పాలక మండలి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారామే పరమావధిగా ముందుకు సాగాలని, ప్రజలుపెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రజాహితపాలన అందించాలని సూచించారు. ముఖ్యంగా కార్పొరేషన్ పరిధిలోని మౌళిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రైనేజీవ్యవస్థ, తాగునీరు, రహదారుల వంటి నిత్యవసర సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని మేయర్‌కు విజ్ఞప్తి చేశారు. సమిష్టి కృషితోనే నగర రూపురేఖలు మారుతాయని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలు సామాన్య ప్రజలకు అందేలా చూడాలని ఆయన కోరారు. అవినీతి రహతి పాలతో కొత్తగూడెం కార్పొరేషన్‌ను ఆదర్శంగా తీర్దిదిద్దాలని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నకైన ప్రజాప్రతినిధులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాల్పంచుకోవాలని సూచించారు.సన్మాన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర రావుతో పాటు కే సారయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, మిర్యాల రంగయ్య, మున్నా లక్ష్మీ కుమారి, ఎస్‌డి సలీం, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళీ, మువ్వా వెంకటేశ్వరరావు, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, రేసు ఎల్లయ్య, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, అడుసుమిల్లి సాయిబాబా, ఎస్‌కే ఫహీమ్ దాదా, డి శంకర్, బంధం నాగయ్య, మండల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## దాచుకున్న సొమ్మును వెంటనే విడుదల చేయాలి



**ప్రజాపక్షం/వైరా:** 2024 మార్చి తర్వాత ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు(పెన్షనర్సకు) ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేసి ఆర్థిక సమస్యల నుండి విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని యలమద్ది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. వైరాలో జరిగిన విలేకరుల సమావేశంలో పిఆర్‌పిఏ జిల్లా కన్వీనర్ యలమర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులు అందక తీవ్ర మానసిక వెదకు, అనారోగ్యానికి గురవుతూ ఇప్పటికే అనేక మంది చనిపోయారని, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకంపడా పోయిందని వైవి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెన్షనర్సకు ఏప్రిల్9 లోగా చెల్లించాలని న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు కూడా వెంటనే రావాల్సిన బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు, జివిఎస్.నారాయణ, బి.కోటేశ్వరరావు, వి.జగన్‌మోహన్‌రావు, నల్లమోతు ఉపేందర్, వైరా మండల పిఆర్‌టియు అధ్యక్షులు వెలిశెట్టి నర్సింహారావు పాల్గొన్నారు.

## 4 పంచాయతీల్లో 100% పన్నులు వసూళ్లు

**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం గోవిందాపురం, కొష్టాల, స్నానాల లక్ష్మీ పురం, లింగన్న పాలెం గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు 100% పన్నులను వసూలు చేయడంలో పూర్తిస్థాయిలో విజయం సాధించారని చెప్పవచ్చు. ప్రభుత్వ ఆర్థిక సంవత్సరం మార్చి31 ముగింపు కావడంతో పన్నుల పూర్తిస్థాయిలో వసూలు చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు మండల పరిషత్ అధికారి సక్రియ, ఎంపివో రాజేశ్వరి సూచనలతో నాలుగు గ్రామపంచాయతీల్లో సెక్రటరీలు గ్రామ ప్రజల సహకారంతో 100% పన్నులు వసూలు చేయడం పట్ల వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నారు.

# క్రాంతికి కన్నీటి వీడ్కోలు

**-నేత్రదానంతో చిరస్థాయిగా నిలిచిన సేవా స్ఫూర్తి**



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, తిమ్మంపేట గ్రామానికి చెందిన పాత్రికేయుడు పోతుగంటి క్రాంతి సోమవారం రాత్రి ఆకస్మిక గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన అకాల మరణం కుటుంబ సభ్యులు, మిత్రులు, పాత్రికేయ లోకాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. మంగళవారం ఆయన స్వగ్రామమైన తిమ్మంపేటలో అంత్యక్రియలేఉ నిర్వహించగా, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై క్రాంతికి కన్నీటి వీడ్కోలు పలికారు. మాజీ ఎంఎల్‌ఏలు తాటి వెంకటేశ్వర్లు, మచ్చా నాగేశ్వరరావు పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు అభిమానులు పాల్గొని క్రాంతి సేవలను స్మరించుకున్నారు. ఇదిలా ఉండగా క్రాంతి మరణానంతరం ఆయన కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం అందరినీ కదిలించింది. మేము సైతం ఫౌండేషన్ సభ్యులు, డాక్టర్ అగర్వాల్ ఐ బ్యాంక్ ప్రతినిధులు సంప్రదించగా కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించారు. దీంతో క్రాంతి నేత్రాలు ఇద్దరు అంధులకు చూపునివ్వనున్నాయి. మరణానంతరం కూడా మరొకరి జీవితాల్లో వెలుగు నింపేలా చేసిన ఈ నేత్రదానం ఆయన సేవాభావానికి నిదర్శనమని పలువురు కొనియాడారు. జీవితం అంతా సమాజానికి అంకితం చేసిన క్రాంతి, మరణంలోనూ ఆద



## పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**పరిస్థితి విషమం - మెరుగైన వైద్య కోసం ఖమ్మం తరలింపు**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మద్యం మత్తులో పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన మడకం దేవయ్య (దేవా) గత కొన్ని ఏళ్లుగా ఒరిస్సా నుంచి వచ్చి చెరుకుపల్లి లో సిర్ధ నివాసం ఏర్పాటు చేసుకొని కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా సోమవారం భార్యా భర్తల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో సత్తుపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్ నందు గల బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ సమీపంలో మద్యం మత్తులో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నట్లు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు తెలిపాడు. స్థానికులు గుర్తించి 108 కి సమాచారం ఇవ్వడంతో హుటాహుటీనా సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది పైలెట్ రాధాకృష్ణ, ఈఎన్‌టి గొల్లమందల కృష్ణ క్షతగాత్రుడికి మెరుగైనవైద్య సేవలు అందిస్తూ సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దేవయ్యకు భార్య, ముగ్గురు ఆడపిల్లలున్నారు.

## కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణనలలో.. బీసీలను ప్రత్యేకంగా లెక్కించాలి

**బీసీ జాక్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కాంపాటి వెంకట్**



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపడుతున్న కూల గణనలో బీసీలను ప్రత్యేకంగా లెక్కించాలని బీసీలకు రావలసిన న్యాయమైన హక్కులను కేంద్ర ప్రభుత్వం కేటాయించాలని బీసీ జాక్ రాష్ట్ర కో ఆర్డినేటర్ కాంపాటి వెంకట్ అన్నారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపడుతున్న కులగనలలో బీసీలను ప్రత్యేకంగా లెక్కించాలని ఆయన డిమాండ్ చేశారు. కులగనలలో బీసీల లెక్క తేల్చకుంటే కులగనను బహిష్కరిస్తామని హెచ్చరించారు. జంతువులు, వాహనాలను, ఇళ్లను లెక్కించే కేంద్ర ప్రభుత్వానికి బీసీల కుటుంబాలను ఎందుకు లెక్కించ కూడదో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. 33 ప్రశ్నలతో కూడిన గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం 12 కాలాన్ని ఎస్టీ నా/ ఎస్సీ నా /ఇతరులా అని ఉన్నది తప్ప బీసీల ఉసే లేదు. బీసీల కాలాన్ని చేర్చకపోతే దేశవ్యాప్తంగా ఉన్నటువంటి బీసీలందరూ ఏకమై కులగలను బహిష్కరిస్తామని హెచ్చరించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీల మీద కపట ప్రేమ తప్ప, బీసీల అభివృద్ధిని కోరుకోవడం లేదని హెచ్చరించారు.

## గ్రీన్‌ఫీల్డ్ హైవేను సందర్శించిన పోలీస్ కమీషనర్ సునీల్ దత్



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం గ్రీన్‌ఫీల్డ్ హైవేను ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్ట్ మేనేజర్ దివ్యతో కలిసి పోలీస్ కమీషనర్ సునీల్ దత్ పరిశీలించారు. త్వరలో గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రారంభమవుతున్న నేపద్యంలో సోమవరం గ్రామం నుండి వైరా పట్టణం రింగు రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్అండ్‌బి అధికారులకు సూచించారు. ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. వైరా రింగు రోడ్డు సెంటర్ నందు రోడ్డు ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. వాహనదారులు, రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాహనదారులు సీట్‌బెల్టు , హెల్మెంట్లు ధరిచంఆలని, మైనర్లకు వామనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా ఏసిపి సారంగపాణి, సిఐ వెంకటప్రసాద్, ఎస్సైలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న విజేందర్‌కు ఘనంగా వీడ్కోలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి ఏరియా జలగం వెంగళరావు ఉపరితల గనిలో సెక్యూరిటీ జమేదర్ గా సుమారు మూడు సంవత్సరాలు విధులు నిర్వహించి,సెక్యూరిటీ జూనియర్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది మణుగూరు ఏరియాకు బదిలీపై వెళుతున్న బందెల విజేందర్ కు మంగళవారం సింగరేణి అధికారులు, ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. జే.వి.ఆర్ గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ విజేందర్ కు శాలువాతో ఘనంగా సన్మానించి విలువైన జ్ఞాపికను అందజేశారు. అనంతరం విజేందర్ కు ఎస్.అండ్ పి.సి సెక్యూరిటీ సిబ్బంది జ్ఞాపికను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ మాట్లాడుతూ సింగరేణి ఆస్తుల పరిరక్షణలో విజేందర్ కార్యదీక్షత అమోఘం అని ప్రశంసించారు. విధులపట్ల ఉన్న అంకిత భావం అయనను మరింత ఉన్నతంగా ఉంచాలన్నారు. బదిలీపై వెళుతున్న ప్రాంతంలో మంచి పేరుతో పాటు మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాస రావు, ఎస్.ఓ.ఎం రాజేశ్వరరావు, ఎస్.ఓ గోవింద్, ఇంజనీర్ జగదీష్, సంక్షేమ అధికారిణి కావ్య, ఏ.ఐ.టీ.యూ.సీ నరసింహారావు, సూర్యప్రకాష్, భీమయ్య, సెక్యూరిటీ జూనియర్ ఇన్స్పెక్టర్ టి.వెంకటేశ్వర్లు, జమేదర్‌లు రాజేశం, దేవదాసు యాక్టింగ్ జమేదర్‌లు ఎన్. శ్రీనివాస రావు, చంద్రశేఖర్ రావు, సీనియర్ సెక్యూరిటీ గార్డ్స్ ఏ.వెంకటేశ్వర్లు, మోహన్ రావు, ఆర్.వి.ఆర్ రాజు, జోసెఫ్, కె.ఎస్.వి.వి నారాయణ, కనకయ్య, రత్నం, రాంబాబు, ఆయాజ్, సుభాని, బాజిత్, సంజీవ్, ఈ.శ్రీనివాసరావు, సూర సురేష్, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్లు గుర్రం రామకృష్ణ, కొక్కెరగడ్డ నగేష్ అధిక సంఖ్యలో ప్రభుత్వ, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డులో సమస్యల పరిష్కారమే ధ్యేయం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో పరిధిలోని 12వ వార్డులో రోడ్డుపై నీళ్లు నిల్వ ఉంటున్నాయని, అలా ఉండకుండా నీళ్లు సాఫీగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వాసవి కళ్యాణ మండపం నుండి వరసిద్ధివ ఇనాయక గుడి వరకు ఉన్న కాల్వల్లో పూడిక తీయాలని వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ మంగళవార ంమున్సిపల్ కమీషనర్‌కు కమీషనర్ గురులింగంకి వివరించారు. కమీషనర్ గురులింగం శానిటేషన్ అధికారి వీరన్నతో కలిసి వార్డులో పర్యటించి కౌన్సిలర్ మాదినేని సునీత తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని డ్రైనేజీలో పూడిక తీపించి రోడ్లుపై నీళ్లు నిల్వకుండా పనులు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు.అనంతరం కౌన్సిలర్ మాదినేని సునీత డ్రైనేజీల్లో టాయిలెట్‌ల నుంచి డైరెక్టర్ పైప్‌లైన్‌లు వేస్తున్నారని వాటి మీద కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.